కదిరిలో ప్రదర్శన నిర్వహిస్తున్న సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు

అరటి రైతుల ఆశలు ఆవిరి..!

◆ ఉద్యానవన రైతుకు ఊతమేదీ.?

◆ కొనేవారు లేక చెట్లపైనే మాగుతున్న కాయలు

◆ పెట్టుబడులు కూడా చేతికందని దుస్థితి

◆ రైతులు విలవిల

◆ కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న పండ్ల తోటలు, రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. గత ఏడాదిలో హార్టికల్చర్ ఎన్‌క్లేవ్ సైతం నిర్వహించి ప్రాధాన్యతనిస్తున్నట్టు ప్రచారం చేశారు. అంతేకాకుండా ఐదేళ్ల ప్రగతిలోనూ ఉద్యానవన పంటలదే ప్రధానమైన లక్ష్యంగా పెట్టుకుని దిగుబడులు రెండింతలు చేస్తామని ప్రకటించారు. ఆచరణలో చూస్తే పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఉద్యానవన రైతులు దిక్కులు చూసే పరిస్థితి నెలకొంది. మొన్నటి వరకు చీనీ రైతుల ఈ రకంగా ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికీ చీనికి సరైన ధర మార్కెట్‌లో లేదు. ఇప్పుడు తాజాగా అరటి పంటనుకొనే నాథుడు లేక చెట్లపైనే కాయలు మాగిపోతున్నాయి. ఒకవేళ ఎక్కడైనా కొన్నా టన్ను రెండు వేలు కూడా ధర ఉండటం లేదు. దీంతో పంటను అర్ధంతరంగా రైతులు తొలగించేందుకు సిద్ధమవుతున్నారు.

టన్ను రెండు వేలు కూడా ధర లేక

జిల్లాలో సుమారు 37 వేల ఎకరాల్లో అరట పంట సాగైంది. ఏడాదికి సగటున 22 లక్షల టన్నుల వరకు దిగుబడి వస్తుంది. రాష్ట్రంలోనే అత్యధిక దిగుబడి అరటికి జిల్లాలోనే వస్తుంది. ఈ పెద్దఎత్తున పంట దిగుబడి వచ్చే ఈ జిల్లాలో కొనేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. మొదటి కోత అయితే కొంత ధర ఉన్నప్పటికీ రెండవ కోతను కోనేవారు లేరు. చెట్లపైనే కాయలు మాగిపోతున్నాయి. ఈ పంటను పండించడానికి ఎకరానికి సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతోంది. ఇంత పెట్టుబడులు పెట్టి పంట బాగా వచ్చినప్పటికీ ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంటోంది. మహారాష్ట్రలోనూ ఎక్కువ పంట ఉండటంతో ఇక్కడ కొనేందుకు వ్యాపారులు రావడం లేదని అంటుండటంతో రైతులకు ఏమి చేయాలో పాలుపోకుండా ఉంది.

మూడు ఎకరాల్లో సాగు చేస్తే కొనేవారు లేరు

మూడు ఎకరాల్లో సుమారు ఆరు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టాను. తుఫాన్లు ఇవన్నీ వచ్చిన పంటను రక్షించుకుని దిగుబడులు బాగా వచ్చాయి. పంట బాగొచ్చిందనుకుంటే కొనేవారు లేక ధర లేదు. టన్ను రెండు వేల రూపాయలకు కూడా అడిగే నాథుడు లేడు. దీంతో చెట్లపైనే కాయలు మాగిపోతున్నాయి. ఏమి చేయాలో దిక్కుతోచడం లేదు. ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలి.

చిన్న ఆంజినేయులు, రెడ్డిపల్లి గ్రామం, బుక్కరాయసముద్రం మండలం.

ఉద్యానవన పంటలకు ఊతమివ్వాలి

అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని ప్రభుత్వం ఒకవైపు ప్రకటనలు చేస్తోంది. ఆచరణలో అదేదీ అమలు జరగడం లేదు. రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగు చేస్తే పండిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. కనీసం పంటను కొనేవారు కూడా ముందుకు రావడం లేదు. కావున తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకుని టన్ను రూ.10 వేల చొప్పున అరటి పంటను కొనుగోలు చేయాలి. అదే విధంగా ఇతర ఉద్యనవన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.

శివారెడ్డి, ఎపి పండ్లతోటల రైతు సంఘం జిల్లా నాయకులు.

టన్ను రూ. 15 వేలతో ప్రభుత్వం కొనుగోలు చేయాలి

పండ్లతోటలు, ఎపి రైతుసంఘం డిమాండ్ - కలెక్టరేట్ వద్ద ఆందోళన

అనంతపురం కలెక్టరేట్ : ప్రభుత్వమే అరటి పంటను టన్ను రూ.15 వేలతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని పండ్లతోటల, ఎపి రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. అరటికి మద్దతు ధర కల్పించాలని కోరుతూ రైతులతో కలిసి సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. అరటి గెలలను కలెక్టరేట్ ముందు ఉంచి మద్దతు ధర ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పండ్ల తోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.శివారెడ్డి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అరటి సుమారు 15 వేల హెక్టార్లలో సాగు అయ్యిందన్నారు. ఎకరాకు లక్ష రూపాయలకు పైగానే రైతులు పెట్టుబడులు పెట్టారన్నారు. పంట చేతికొచ్చే సమయంలో ధరలు పడిపోవడంతో రైతులకు పెట్టుబడులు కూడా చేతికందని పరిస్థితి నెలకొందన్నారు. అరటిని కొనుగోలు చేసేందుకు వ్యాపారులెవరూ తోటల వద్దకు రావడం లేదన్నారు. వచ్చిన వ్యాపారులు కూడా సిండికేట్ అయ్యి టన్ను రూ.2 నుంచి రూ.3వేలకు మించి కొనడం లేదన్నారు. కూలి కూడా గిట్టుకోకపోవడంతో చేసేది లేక రైతులు పంటను కాయలతో పాటు తొలగించే పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం జిల్లాలో సాగుచేసిన 75 శాతం పంట కోత దశలో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వీటి కొనుగోలుకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి టన్ను రూ.15,000తో తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యాన శాఖ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అరటి తోటలు పరిశీలించి జరిగిన నష్టం ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. నష్టపోయిన ప్రతి అరటి రైతుకూ టన్ను రూ.15 వేలకు తక్కువ కాకుండా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ స్పందిస్తూ ఉద్యాన శాఖ అధికారులు, కంపెనీలతో మాట్లాడి అరటి రైతులకు మేలు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరటి రైతులు హనుమంతు, చిన్న ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు రెడ్డిపల్లి శ్రీనివాసులు, సంజీవరెడ్డి, వెంకట కొండ, బి.చంద్రశేఖర్ రెడ్డి, జయచంద్రా రెడ్డి, గంగిరెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

సోషలిజంతోనే ప్రత్యామ్నాయం

◆ న్యూయార్క్ మేయర్ గెలుపు సామ్రాజ్యవాదులకు చెంపపెట్టు

◆ ప్రయివేటు జపం చేస్తూ చంద్రబాబు పాలన

◆ ప్రజా పోరాటాల మద్దతుతో సోషలిజం సాధ్యం

◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

◆ కదిరిలో 'అక్టోబర్ విప్లవం విశిష్టత'పై సదస్సు

ప్రజాశక్తి-కదిరి టౌన్

కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సోషలిజం పాలనతోనే సాధ్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలియజేశారు. 'అక్టోబర్ విప్లవం–విశిష్టత' అన్న అంశంపై శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నాడు సదస్సు నిర్వహించారు. సదస్సుకు శ్రీనివాసరావుతో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సీనియర్ నాయకులు జి.ఓబులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా కదిరి పట్టణం ఆర్అండ్‌బి అతిథి గృహం నుంచి కోనేరు వద్ద ఉన్న ఎస్‌కె ఫంక్షన్ హాల్ వరకు సిపిఎం శ్రేణులు ఎర్రజెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఎస్‌కె ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సదస్సులో శ్రీనివాసరావు మాట్లాడారు. అసలైన అభివృద్ధికి కార్మికులు, కర్షకులు, రైతులు మూలం అన్నారు. అలాంటి కార్మికుల మనుగడకు సోషలిజమే అసలైన ప్రత్యామ్నాయం అన్నారు. రష్యాలో దున్నేవానికే భూమి, పరిశ్రమలపై కార్మికులకు హక్కు, విద్య, వైద్యం, ఉద్యోగాల కల్పన, ఆహారభద్రతను అక్కడి సోషలిస్టు ప్రభుత్వం బాధ్యతగా అందించిందన్నారు. కమ్యూనిస్టులకు పాలన చేయడం రాదని ఎద్దేవా చేసిన పెట్టుబడిదారులు ముక్కున వేలేసుకునేలా అందరికీ ఉపాధి కల్పిస్తూ పాలన సాగించిందన్నారు. వామపక్ష పార్టీలు అధికారంలో ఉన్న కేరళ దేశంలో పేదరికం లేని రాష్ట్రంగా ఆదర్శంగా నిలిచిందన్నారు. సున్నా శాతం పేదరిక నిర్మూలన కమ్యూనిస్టు పార్టీల ప్రభుత్వంలో సాధ్యమైందని తెలియజేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారి వ్యవస్థకు సహకరిస్తూ పాలన సాగిస్తోందన్నారు. రైతులు, కార్మికులను అణిచివేతకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివద్ధి పేరుతో పంటలు పండే భూములను కార్పొరేట్‌కు 90 పైసలతో ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయివేటు జపం చేస్తూ పాలనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సరిగా పనిచేయవు, ప్రయివేటు సంస్థల్లో మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన చెప్పడం సిగ్గుచేటన్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఇప్పుడు చంద్రబాబు ఇద్దరూ అంబానీ, అదానీ కోసం పనిచేసే పాలన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పి4 అంటూ గొప్పలు చెప్పే రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత కార్మికుల సంక్షేమాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అంగన్వాడీలు, ఆరోగ్య కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులకు 15 సంవత్సరాలుగా వేతనాలు ఇవ్వడం లేదంటే ఈ ప్రభుత్వాలు ఎవరి కోసం పని చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను నిర్వీర్యం చేసేలా చంద్రబాబు విధానాలు ఉన్నాయన్నారు. అమెరికాలో 20 లక్షల మంది తెలుగు వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తుంటే చంద్రబాబు దీనిపై ఎందుకు నోరుమెదపడం లేదని నిలదీశారు. స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తూ మిట్టల్‌కు భూములు కేటాయిస్తుండడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.

బీహార్లో ఎన్నికలకు ఒక్కరోజు ముందు మహిళలకు రూ.10వేలు ఇచ్చారని, ఆ డబ్బుతోనే అక్కడి ఎన్నికల్లో ఎన్డీఏ గెలిచింది తప్పా ప్రజల మద్దతుతో కాదన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు హిందూ, ముస్లిం మతాలు మధ్య బిజెపి చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. ప్రజలు ఇలాంటి మతోన్మాద పాలనను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాల ద్వారా ఎర్ర జెండా నీడలో పేదలు, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు.

అమెరికా వంటి దేశాల్లో సోజలిజం లేదు.. కమ్యూనిస్టు పార్టీ లేదు అంటూ బీరాలు పలికన సామ్రాజ్య వాదులకు న్యూయార్క్ నగరంలో మేయర్‌గా సోషలిజం బావాలు కలిగిన అభ్యర్థి గెలవడం చెప్పపెట్టు అన్నారు. తాను సోషలిస్టు మద్దతుదారున్ని అన్ని చెప్పి ఎన్నికల ప్రచారం చేసిన మమ్దనీకి న్యూయార్క్ ప్రజలు మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. సోషలిజంకు కాలం చెల్లిందని చెప్పుకునే పాలకులకు న్యూయార్క్ మేయర్ గెలుపు గుణపాఠంగా నిలుస్తుందన్నారు.

సోషలిజమే పరిష్కారం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

పేద, మధ్యతరగతి ప్రజలు, కార్మికులు, రైతుల అభివృద్ధి సోషలిజం ద్వారానే సాధ్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ తెలియజేశారు. అక్టోబర్ విప్లవం ప్రపంచ గమనాన్ని మార్చివేసిందన్నారు. దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం లేని సమాజాన్ని సాధించడం కోసం, సోషలిజం స్థాపనకు ప్రతి ఒక్కరూ అక్టోబర్ విప్లవ స్పూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు మాట్లాడుతూ దేశంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించలేదన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం ఆదానీ, అంబానీలకు అనుకూలంగా చట్టాలు చేసి కార్మికులకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. ఇలాంటి వాటిపై ప్రజలందూ ఐక్యమత్యంతో పోరాడి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సి.రామక్రిష్ణ, కమిటీ సభ్యులు దిల్షాద్, జడ్పీ.శ్రీనివాసులు, జిఎల్.నరసింహులు, ఎన్.లక్ష్మీనారాయణ, జంగాలపల్లి పెద్దన్న, ఎ.హరి, జగన్, ఫిరంగి ప్రవీణ్ కుమార్, సాంబశివ, రామ్మోహన్, బాబ్జాన్, సుధాకర్ రెడ్డి, ముస్తాక్, అంజి, ముత్యాలు, ఇ.బాబా, పైపల్లి గంగాధర, ముదిగుబ్బ పెద్దన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ప్రజాశక్తి సిబ్బంది

విలేకరిపై దాడి హేయం

చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

వాస్తవాలను ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేసిన చిలమత్తూరు ప్రజాశక్తి విలేకరిపై ఇటీవల అధికార పార్టీ రాజకీయ నాయకుడు దాడి చేయడం అత్యంత హేయమైన ఘటన అని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాత్రికేయులు కోరారు. ఈ మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీని ప్రజాశక్తి జిల్లా ఎడిషన్ మేనేజర్ వేణుగోపాల్, ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, నాగార్జున ఆధ్వర్యంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలమత్తూరు మండల పరిధిలోని తుమ్మలకుంట గ్రామం నుంచి శిర రహదారి వరకు రూ.45 లక్షల జిఎస్ నిధులతో వేస్తున్న రోడ్డు నాణ్యతగా లేదని ప్రజాశక్తి పేపర్లో విలేకరి వార్త రాశాడన్నారు. దీనిపై కాంట్రాక్టర్, మాజీ జెడ్పిటిసి నాగరాజు యాదవ్, అతని కుమారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ విలేకరిపై దాడి చేశారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా ప్రజాశక్తి విలేకరిపై అక్రమ కేసు బనాయించడం దుర్మార్గమన్నారు. దీనిపై విచారణ జరిపించాలని ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకరులు మహేష్, శ్రీరాములు, లక్ష్మీనారాయణ, బుక్కపట్నం శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుర్తుండిపోయేలా బాబా శతజయంతి ఉత్సవాలు

హాజరుకానున్న రాష్ట్రపతి, ప్రధాని, ముఖ్యమంత్రులు

పర్యాటకుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి

సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె. రత్నాకర్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీసత్యసాయిశతజయంతి వేడుకలు గుర్తుండిపోయేలా నిర్వహిస్తున్నామని శ్రీసత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె. రత్నాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీసత్యసాయి శతజయంతి వేడుకల నిర్వహణపై మాట్లాడారు. శతజయంతి ఏర్పాట్లు దాదాపు సంవత్సరం క్రితమే ప్రారంభమయ్యాయన్నారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్, సేవా సంస్థలు, పూర్వ విద్యార్థులు, వేలాది మంది వాలంటీర్లు సమన్వయంతో పెద్ద స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రైల్వే స్టేషన్ నుంచి ఆశ్రమం వరకు మొత్తం పట్టణం భక్తులను ఆహ్వానించేందుకు అందంగా అలంకరించినట్లు వివరించారు. ఈ సంవత్సరం కాలంలో దేశ, విదేశీ భక్తులు కలిసి 220కిపైగా సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను శతజయంతి సందర్భంగా సమర్పించారన్నారు. ఇంతకాలం శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవంగా పిలువబడిన ఈ కార్యక్రమం ఇప్పుడు శ్రీ సత్య సాయి రథోత్సవంగా పునరుద్ధరించబడినట్లు చెప్పారు. ఈ రథోత్సవం ఈనెల 18 నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఈ శతజయంతి వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొననున్నారన్నారు. 19న ప్రధానమంత్రి, 22న రాష్ట్రపతి హాజరుకానున్నారన్నారు. 22న జరిగే కాన్వొకేషన్‌కు ప్రధాన అతిథిగా హాజరుకానున్న ఉపరాష్ట్రపతి 23న నిర్వహించే సత్యసాయి జన్మదిన వేడుకల్లో పాల్గొంటారన్నారు. అంతేకాకుండా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా హాజరుకానున్నట్లు రత్నాకర్ వివరించారు. శతజయంతిని పురస్కరించుకొని స్మారక నాణెం, తపాలా స్టాంప్ విడుదల చేయబడనుందన్నారు. శతజయంతి ఉత్సవాలకు భక్తుల రాక సులభతరం చేయడానికి, భారత ప్రభుత్వం, సదరన్ రైల్వేస్ కలిసి 45 ప్రత్యేక రైళ్లను పుట్టపర్తికి నడుపుతున్నారన్నారు. ఈ సంవత్సరం వేడుకలలో గ్లోబల్ భాగస్వామ్యం విస్తరించిందని చెప్పారు. అనంతరం శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆల్‌ఇండియా అధ్యక్షులు నిమిష్ పండ్యా మాట్లాడారు. సంస్థతో ఏ సంబంధమూ లేని అనేక మంది పుట్టపర్తికి వస్తూ ప్రేమతో సేవలో పాల్గొంటున్నారని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఆర్‌జె రత్నాకర్

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

ప్రభుత్వాసుపత్రికి వచ్చే పేదలందరికీ మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో డిజిటల్ ఎక్సరే యూనిట్, ఐసియు మానిటల్ యూనిట్‌ని ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో సమస్యలపై డాక్టర్లు, సిబ్బందితో ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రధాన సమస్యగా మారిన మూత్రశాలలను ఆసుపత్రి బయట ఏర్పాటు చేస్తామన్నారు. పేద, మధ్య తరగతి వారు అనేకమంది ప్రభుత్వ వైద్యులపై నమ్మకంతో ఆసుపత్రులకు వస్తుంటారని, వారికి సేవా భావంతో వైద్యం అందించాలని సూచించారు. రోగులపై సిబ్బంది దురుసుగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులు అందాయని.. మరోమారు అలా జరగకుండా చూసుకోవాలని సూచించారు.

ఆసుపత్రిలో సమస్యలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

20న కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-గుంతకల్లు

భవన నిర్మాణం రంగంలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమ బోర్డును పున:ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వతేదీన కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు అనుబంధ ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఈమేరకు సోమవారం స్థానిక మస్తాన్‌పేటలో ఇందుకు సంబంధించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, జిల్లా నాయకులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డును నిలుపుదల చేసి తీరని అన్యాయం చేసిందన్నారు. అప్పడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి నాయకులు తాము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పున:ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం ముగిసినా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పున: ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన కలెక్టరేట్ ఎదుట ధర్నాలో కార్మికలోకం పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాకీర్, చిన్నా, వీరేష్, చంద్ర, మారెప్ప, యుగేంద్ర, వసంత, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

నాగలాపురంలో పడకేసిన పారిశుద్ధ్యం

కంపు కొడుతున్న మురుగు నీరు-రోగాలబారిన ప్రజలు

ప్రజాశక్తి-డి.హీరేహాల్

మండలంలోని నాగలాపురం గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. గ్రామంలో ఎటుచూసినా మురుగునీరు ఏరులై పారుతోంది. ముఖ్యంగా ప్రధాన రహదారిపై చేరిన మురుగునీరు చెరువును తలపిస్తోంది. దీంతో మురుగు నీటిలో గ్రామస్తులు రాకపోకలు సాగించలేకపోతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో పారిశుధ్యం అధ్వానంగా మారడంపై ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై చేరి చెరువులను తలపిస్తున్నాయి. ఫలితంగా దోమలు వృద్ధిచెందడంతో పాటు దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థను సరిచేసి మురుగునీరు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రెయినేజీ లేక రోడ్డుపై పారుతున్న మురుగునీరు

బ్రిడ్జిపై పాలిష్ వ్యర్థాలు

వాహనదారుల ఇబ్బందులు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

పట్టణ సమీపంలోని పెన్నానదిపై ఉన్న పాతబ్రిడ్జి పక్కనే నిర్మించిన కొత్త బ్రిడ్జిపై బండల పాలిష్ వ్యర్థాలను వదులుతున్నారు. దీంతో వాటిని తప్పించబోతున్న వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. బ్రిడ్జి నిర్మించి అతి తక్కువ కాలమే అయినా నాణ్యత సరిగా లేకపోవడంతో బ్రిడ్జిలోని చువ్వలు బయటకు వస్తున్నాయి. దీంతో అటుపోతే గుంత.. ఇటుపోతే వ్యర్థాల కుప్పలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చడంతోపాటు పాలిష్ వ్యర్థాలు బ్రిడ్జిపై వేయకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బ్రిడ్జిపై ఉన్న బండల పాలిష్ వ్యర్థం

ప్రజాశక్తి www.prajasakti.com

ప్రభుత్వం దిగొచ్చేంత వరకు ఉద్యమం

వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

సంతకాలు సేకరిస్తున్న వైసిపి నాయకులు

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం దిగొచేంత వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం స్థానిక జెఎన్‌టియు సమీపంలో వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ విజన్ ఉన్న నాయకుడు కాబట్టే 2019లో అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ఉండాలన్న లక్ష్యంతో 17 నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మూడేళ్లలోనే 7 కళాశాలలు అందుబాటులోకి తెచ్చారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరించేందుకు పూనుకోవడం బాధాకరమన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

27 నుంచి రైతుసంఘం జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-బెలుగుప్ప

బెలుగుప్పలో పోస్టర్లను విడుదల చేస్తున్న రైతుసంఘం నాయకులు

వచ్చేనెల 27, 28వతేదీల్లో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం 13వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని హమాలీ కార్యాలయం వద్ద ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి రైతుసంఘం పోరాటాల ఫలితంగా అనేక రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. ప్రధానంగా జిల్లాలో సాగునీటి సమస్య పరిష్కారానికి జలాగ్రహ దీక్ష చేపట్టినట్లు వివరించారు. పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉరవకొండ నుంచి కలెక్టర్ కలెక్టరేట్ వరకూ పాదయాత్ర చేపట్టి కలెక్టరేట్ ముందు ధర్నా చేశామన్నారు. వీటితోపాటు 544-డి రోడ్డు నిర్వాసితుల సమస్యల కోసం పోరాటం చేసి నిర్వాసితులకు పరిహారం ఇచ్చేంత వరకు పోరాటం చేశామన్నారు. వీటితోపాటు అనేక సమస్యలపై పోరాటాలు చేశామన్నారు. ఈనేపథ్యంలో 27, 28వతేదీల్లో గార్లదిన్నెలో నిర్వహించనున్న మహాసభల్లో ప్రస్తుతం జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చరించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, మండల అధ్యక్షులు బాబు, నాయకులు బికె భీమన్న, మరెన్న, వెంకటేశలు, మల్లి, తిమ్మప్ప, పాతన్న, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : నవంబర్ 27, 28వ తేదీల్లో గార్లదిన్నెలో నిర్వహించనున్న ఎపి రైతుసంఘం 13వ జిల్లా మహాసభలకు సంబంధించిన పోస్టర్లను సోమవారం మండలంలోని కడవకల్లు గ్రామం వైఎస్ఆర్ సర్కిల్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, రైతుసంఘం మండల అధ్యక్షులు బి.భాస్కర్‌రెడ్డి, మండల నాయకులు వెంకట శివారెడ్డి, టి.పెద్దయ్య, జె.పెద్దయ్య, వి.కుళ్లాయప్ప, జి.ఆదినారాయణ, అన్నయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

అనంతపురం : వజ్రకరూరు మండల కేంద్రంలో జిల్లా మహాసభలకు సంబంధించిన పోస్టర్లు ఎపి రైతుసంఘం నాయకులు సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు విరూపాక్షి, రైతుసంఘం మండల కార్యదర్శి సుధాకర్, అధ్యక్షులు ఓబుళపతి, రైతులు షేక్షా, ప్రకాష్, మహబూబ్‌బాషా, నరసింహులు, శివ, ఋషి, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : ఈనెల 27, 28వతేదీల్లో నిర్వహించనున్న ఎపి రైతుసంఘం జిల్లా మహాసభలకు సంబంధించిన పోస్టర్లను సోమవారం స్థానిక ఎపి రైతుసంఘం కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్‌కుమార్, సాయికుమార్ నాయకులు ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం పూర్వపు కార్యదర్శి మల్లేష్, శివకుమార్, సాసావలి, హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి-శింగనమల

శింగనమలలో జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ సహకార జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా గుర్రం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సహకార సంఘం ద్వారా రైతాంగం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే శింగనమల, తరిమెల, సోదనపల్లి గ్రామాల్లో నిర్మిస్తున్న నూతన గోడౌన్లను సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సభ్యులతో సహకార ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సహకార విద్యాధికారి ఎంబి మురళీమోహన్, మానిటరింగ్ ఆఫీసర్ ఎస్.మహబూబ్‌దౌలా, సంఘం ముఖ్యకార్య నిర్వహణ అధికారి కె.నారాయణస్వామి, సహకార సంఘం సిబ్బంది కుళ్లాయిస్వామి, మసూద్, సలకంచెరువు తిరుపాలు, ఎస్సీ నారాయణరెడ్డి, పెద్దమ్మట్లగొంది నాగేంద్ర, శింగనమల పెద్ద నాగమని, బండమీదపల్లి చిన్నయ్య, నాయనవారిపల్లి పుల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రంలో మాట్లాడుతున్న వక్తలు

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలోని పిఎసిఎల్‌లో సోమవారం సహకార సంఘం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సహకార జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ సి.కేసన్న, పర్సన్స్ కొత్తపల్లి గంపన్న, రేగడి కొత్తూరు ఎం.రామాంజనేయులు, ఎడిసిసి బ్యాంకు మేనేజర్ ఫణికుమార్, సూపర్‌వైజర్ భరత్, సిఇఒ ముస్తఫా, సిబ్బంది కొండారెడ్డి, నందిని, నాయకులు పూల నారాయణస్వామి, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయసేవలు పొందండి

జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవా సాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లు తమ ఆర్థిక లావాదేవీలు, ఆస్తి సమస్యలపై న్యాయస్థానాల ద్వారా ఉచితంగా పొందేందుకు శాశ్వత లోక్ అదాలత్ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్ అధ్యక్షతన సోమవారం నగరంలోని ఎన్‌జిఒ హోంలో న్యాయసేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో పెన్షనర్లకు ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరుఏ రంగంలో ఉన్నా అత్యున్నత స్థానాలు పొందిన మనల్ని ప్రోత్సహించిన సమాజానికి చేతనైన సేవా అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. న్యాయ సేవా సాధికార సంస్థ తరుపున సీనియర్ సిటిజన్స్‌కు ఎదురైన సమస్యలపై న్యాయ స్థానాల ద్వారా చట్ట నియంత్రణ పరిధిలోపు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీ సెక్రటరీ ప్రభాకర్, కోశాధికారి రామకృష్ణ, గౌరవ సలహాదారులు గోవిందరాజులు, లోక్ అదాలత్ సభ్యులు నాయకులు రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అభివృద్ధిపై శిక్షణ

పుట్లూరు : నేటి నుంచి మూడు రోజులపాటు సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్స్‌లకు మంగళవారం నుంచి మూడు రోజులపాటు మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు అలివేలమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.

యల్లనూరు : మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులకు నేటి నుంచి మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపిడిఒ కరుణసాగర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కవులకు సన్మానం

నార్పల : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో కవులు, సామాజికవేత్తలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు జూటూరు షరీఫ్, సామాజికవేత్త లక్ష్మీనారాయణ, సభ్యులు వెంకటేశ్వర్లు ప్రసాద్, నరసింహారెడ్డి, వై.శ్రీరాములు, ఎన్.కొనారెడ్డి, కొనయ్య, గ్రంథాలయధికారి ఎ.కావేరి, సిబ్బంది వెంకటేశులు పాల్గొన్నారు.

రేమండ్ పరిశ్రమ ఏర్పాటు హర్షణీయం

రాప్తాడు : మండల కేంద్రం సమీపంలోని పండమేరు సమీపంలో ఉన్న జాతీయ రహదారి పక్కన జాకీ స్థానంలో రైమండ్ పరిశ్రమ ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలో సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించనున్న జాకీ కంపెనీని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ముడుపుల ఆశతో జాకీ కంపెనీని వెనక్కి పంపేశారన్నారు. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జాకీ కంపెనీ స్థానంలో రూ.500 కోట్లతో రైమండ్ కంపెనీ ఏర్పాటుకు అనుమతులు తీసుకురావడం చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు శ్రీరామ్, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గుట్కా రవాణాపై దాడులు

పట్టుబడిన గుట్కా వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

అనంతపురం : అనంతపురంలోని జాతీయ రహదారిలోని డి-మార్ట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న పాన్‌మసాలా, గుట్కా వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. కర్నాటక నుంచి తెలంగాణకు ఐచర్ వాహనంలో 120 బ్యాగుల్లో పాన్‌మసాలా, గుట్కా వస్తువులను తరలిస్తుండగా దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.31.20లక్షలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్.జమాల్ బాష, కె.రాకేష్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

భూముల రీసర్వే వేగవంతం చేయండి

బెలుగుప్ప : మండల పరిధిలోని ఐదు గ్రామాల్లో భూముల రీసర్వేను వేగవంతం చేయాలని తహశీల్దార్ బి.అనిల్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఇప్పటి వరకూ ఎంపిక చేసిన ఎర్రగుడి గ్రామ పంచాయతీలో 60 శాతం భూముల రీసర్వే పూర్తయిందన్నారు. ఇంకా 1,100 ఎకరాలు చేయాల్సి ఉందన్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణాంగా కొంత ఆలస్యం అయిందన్నారు. కావున వెంటనే రీసర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటి గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్‌బాబు, వీఆర్వోలు ఈశ్వర్‌రెడ్డి, రమేష్ స్వామి, ఎర్రిస్వామి, నగేష్, రాజశేఖర్, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌కెలో పంట నమోదు జాబితా

యల్లనూరు : మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 2025 ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలతోపాటు బీడు భూముల వివరాల జాబితాను మండలంలోని ఆయా రైతు సేవాకేంద్రాల్లో ఉన్న నోటీస్ బోర్డులో ఉంచామనిమండల వ్యవసాయ శాఖ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఏవైనా తప్పులు, సందేహాలు ఉంటే ఆయా ఆర్ఎస్‌కె సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

రైతుల ఖాతాల్లో బకాయి సొమ్ము జమ చేయాలి

అనంతపురం : రైతులకు సంబంధించి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రభుత్వం రైతుల ఖాతాలకు జమ చేయాలని సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్ డిమాండ్ చేశారు. సోమవారం ఉరవకొండలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిద్ధప్పతో కలిసి ఎంపిడిఒ రవిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరవకొండ మండలంలో 2017-18కు సంబంధించిన వివిధ రకాల రైతులు, ప్రజలు చేపట్టిన పనులకు బిల్లుల బకాయిలు అందలేదన్నారు. కావున వెంటనే ఆయా పనుల బకాయిలను చెల్లించాలన్నారు.

పాఠశాలలో ఆధార్ క్యాంపులు హర్షణీయం

అనంతపురం సిటీ : రాష్ట్రంలో విద్యార్థుల ఆధార్ అప్‌డేట్ కోసం ఈనెల 15 నుంచి 26వతేదీ వరకూ జిల్లాలోని పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మంది విద్యార్థుల ఆధార్‌లో మార్పులు చేయాల్సి ఉందన్నారు. ఆధార్‌లో తప్పులు ఉండటం వల్ల అపార్ జనరేషన్ కోసం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సౌకర్యార్థం ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

అరటి రైతులను ఆదుకోవాలి

శింగనమల : జిల్లాలో అరటి పంట సాగు చేసి నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, చెన్నప్పయాదవ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా 3.14 లక్షల ఎకరాల్లో రైతులు ఉద్యానపంటలు సాగు చేశారన్నారు. వాటిలో ఎక్కువగా అరటి పంట సాగు చేశారన్నారు. దీంతోపాటు బొప్పాయి, చీనీ, దానిమ్మ, నిమ్మ, రేగు, జామ, సపోటా, కరివేపాకు, బంతిపూలు, తదితర పంటలు సాగు చేశారన్నారు. అయితే ఒక్కసారిగా ధరలు పడిపోవడంతో వారందరూ దిక్కుతోచని స్థితిలో పడిపోయారన్నారు. దళారులు, వ్యాపారస్థులు కుమ్మక్కు కావడంతోపాటు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కావున ప్రభుత్వం స్పందించి అరటితోపాటు ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం మండల తహశీల్దార్ భాస్కర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 800 విద్యార్థులు ఉండగా మంచినీరు, టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఉన్న విద్యార్థులకు ఉపయోగపడలేనీ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. వెంటనే కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఎఫ్ఐ నాయకులు ధనుష్, చరణ్, సతీష్, అరుణ్ కుమార్, జస్వంత్, చందు, సుమంత్, రోహిత్. తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I Bandaru Nagaraju S/o Bandaru Narayana Swamy 3/36 Old Sc Colony Bukkarayasamudhram (Anantapur District) I Have Changed My Name From **Bandaru Nagaraju (Old name)to Shaik Nawaz (New Name)** Hense forth My Name Being called as **Shaik Nawaz** For all future purposes.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT BALLARI
MVC No.241/2025

Between:
Rambabu ...**Petitioner**
AND
Niharika and others ...**Respondents**

NOTICE

NOTICE TO RESPONDENT NO.2
Shaik Ismail son of Shaik Mastan, Major, owner of the Car Bearing Reg No. AP 39/ HH 0352 R/o. H.No. 20/142, Hanumesh Nagar, Guntakal, Ananthapur 515 801.
WHEREAS, the above petitioners have filed the above claim petition under section 166 of IMV Act against you being the owner of the Car Bearing Reg No. AP 39/HH 0352 for seeking compensation on account of injuries sustained to him in a motor vehicle accident that occurred on 02.01.2025 at about 9.50 a.m. near Sindhura Bar and Resturant, Mirchi Yard, RTC Bus Stand Road, Ananthapur road, within jurisdiction of Ananthapur Traffic PS,
You are hereby directed to appear in this court in person a on or by pleader duly instructed 08th December 2025 at about 11.00 a.m. in the forenoon before this Honourable court to show cause against he above petition, failing wherein the petition will be heard and determined ex-parte.
Given under my hand and seal of the court on this 15th day of November 2025.
(By order of the court)

B.JAGANNATHA, Advocate for the Petitioners
Chief Administrative Officer, Prl District & Session Court, Ballari

JCNRM DEGREE COLLEGE
TADIPATRI-515411 ANANTHAPURAMU (Dt) A.P

AP OAMDC-2025 Spots Category-B Admissions(2025-2026)

AP OAMDC Spot Admissions for left over Vacancies along with EWS & Category - B in Degree Courses will be held from 17-11-2025 to 20-11-2025 at the College Office From 9:00 A.M to 5:00 P.M The Intrested Students may attend with all orginal certificates along with neccesary fee. The Admission will be made as per the APSCHE guidelines.

Degree Courses	B.com Hounours (CA)	B.Sc Hounours (Zoology)	B.Sc Hounours (Bio-Tech)	B.Sc Hounours (Computer Science)

Eligiblity:-
1. The Candidates Who have not taken admission at any college.
2. 10+2 Candidates are eligible through Recognized Board
Contact : 9440844276

పెళ్లింట విషాదం..

వంటగ్యాస్ లీకై మంటలు-ఏడుగురికి గాయాలు

ప్రజాశక్తి-గుంతకల్లు

చికిత్స పొందుతున్న బాధితులు

పట్టణంలోని ఓ పెళ్లింట విషాదం నెలకొంది. ఇంట్లో గ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో ఏడుగురికి గాయాలపాలైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక రాయల్ సర్కిల్‌లో నివాసం ఉంటున్న వడ్డే రామాంజినేయులు ఇంట ఆదివారం పెళ్లి సంబరాలు జరిగాయి. అయితే సోమవారం సాయంత్రం తిరుగు పెళ్లి (రిషిష్షన్) ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఉదయం వంటగదిలో సిలిండర్ మార్చేందుకు మహిళ ప్రయత్నిస్తూ రెగ్యులేటర్ సక్రమంగా అమర్చకపోవడంతో గ్యాస్ లీకై పక్కనే దేవుడి గదిలో ఉన్న దీపాలకు మంటలు వ్యాపించాయి. వెంటనే అప్రమత్తమై అక్కడ ఉన్నవారు మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే పెళ్లికి వచ్చిన రామాంజినేయులు బంధువులు రాజేశ్వరి, రాధ, ఉమాదేవి, చాముండి, దీక్షిత, ఆకాష్, సురేఖకు గాయ్యాలయ్యాయి. గాయపడ్డ వారిని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాధితులకు ఎమ్మెల్యే సోదరుడి పరామర్శ

గ్యాస్ సిలిండరు లీకై జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు సోమవారం పరామర్శించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

భార్యాభర్తల అనుబంధంపై స్పీకర్ వ్యాఖ్యలు బాధాకరం

ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, చంద్రిక

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

'బీచ్‌లో భార్యాభర్తలు రెండు పెగ్గులు వేసుకునే కల్చర్ రావాలి' అని శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, చంద్రిక సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్వహించిన వైజాగ్ ప్రాపర్టీ ఫెస్ట్-2025లో ఈ వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. విశాఖ బీచ్‌లో భార్యాభర్తలు రెండు పెగ్గులు వేసుకునే కల్చర్ ఉండాలని.. భర్త బీచ్‌లో కూర్చొని రెండు పెగ్గులు వేసుకుంటే, భార్య ఐస్‌క్రీమ్ తింటూ ఎంజాయ్ చేసేలా ఏర్పాటు ఉండాలన్నారు. అవేం లేకుండా ప్రభుత్వం పర్యాటకులను విశాఖ రమ్మంటే ఎందుకు వస్తారని ప్రశ్నించారు. విశాఖలో అభివృద్ధి కావాలంటే లిబరల్‌గా ఉండాలన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు విశాఖపట్నం జిల్లా గౌరవాన్నే వేలెత్తి చూపుతున్నాయన్నారు. మహిళలు రాజకీయాల్లో, రాజకీయ నిర్ణయాల్లో భాగస్వామ్యం కావాలికానీ.. పబ్బు కల్చర్‌లో కాదన్నారు. ఇటీవల ప్రభుత్వాలు మహిళల హక్కులు, సమాజ భద్రతకు గౌరవం ఇవ్వకుండా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోవా వంటి ప్రాంతాల్లో ఉండే సంస్కృతిని రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఇలాంటి చౌకబారు మాటలు మానుకోవాని, లేనిపక్షంలో మహిళలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

అడవుల పెంపకానికి అధిక ప్రాధాన్యత

అనంతపురం : రాష్ట్ర ప్రభుత్వం అడవులు పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని జెఎన్‌టియు ఉపకులపతి హెచ్.సుదర్శనరావు తెలిపారు. సోమవారం స్థానిక జెఎన్‌టియులో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వద్ద ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శారద ఆధ్వర్యంలో 'కార్తీక వన సమర్ధన' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా దాదాపు వంద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్టీఆర్ వైద్యసేవలు : డిసిఒ

అనంతపురం : పాదర్శకంగా ఎన్‌టిఆర్ వైద్యసేవలు అందించనున్నట్లు ఎన్టీఆర్ వైద్యసేవల జిల్లా సమన్వయకర్త (డిసిఒ) డాక్టర్ గంగాధర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్యసంస్థల్లో పారదర్శకంగా ఎన్టీఆర్ వైద్య సేవలు అమలయ్యేలా క్షేత్రస్థాయిలో సిబ్బందిని కలుపుకుని సమిష్టితో కృషి చేస్తామన్నారు.

భూ సమస్యలకు పరిష్కారం

యల్లనూరు : భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తహశీల్దార్ రాము సూచించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విఆర్ఒ, సర్వేయర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయాల వద్దే రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ, సిబ్బంది పాల్గొన్నారు.

జెఎన్‌టియు బీ ఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన బీ.ఫార్మసీ 1వ సంవత్సరం 2వ సెమిస్టర్ (ఆర్.23) రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు, బీ.ఫార్మసీ 1వ సంవత్సరం 2వ సెమిస్టర్ (ఆర్.19), (ఆర్.15) సప్లిమెంటరీ, బీ.ఫార్మసీ 1వ సంవత్సరం 1వ సెమిస్టర్ (ఆర్.23), (ఆర్.19), (ఆర్.15) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ వి.నాగప్రసాద్‌నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ ఎపి శివకుమార్ అడిషినల్ కంట్రోలర్స్ జి.శంకర్ శేఖర్‌రాజు, శ్రీధర్, అంకారావు మొగిలి తెలిపారు.

సిపిఐ నాయకురాలు మృతి

గుత్తి : పట్టణంలోని న్యూ సిపిఐ కాలనీలో ఉండే సిపిఐ సీనియర్ నాయకురాలు మాహబూబ్‌బీ (52) సోమవారం మృతి చెందింది. ఆమె కొంతకాలంగా అనారోగ్యానికి గురైంది. ఈక్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించి మరణించింది. విషయం తెలుసుకున్న కెవిపిఎస్, సిపిఐ నాయకులు ఆమె ఇంటికి వెళ్లి మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, సిపిఐ మండల కార్యదర్శి జి.రామదాసు, నాయకులు టి.రమేష్, రాజు యాదవ్, షేక్ నజీర్, వెంకటరాముడు, మహబూబ్‌బాషా, డోలక్ షఫీ, మధు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త మృతికి నివాళి

శింగనమల : తెలుగుదేశం పార్టీ కార్యకర్త గంగన్న మృతికి శింగనమల మార్కెట్ యార్డు ఛైర్మన్ దండు శ్రీనివాసులు నివాళులర్పించారు. మండల పరిధిలోని పెద్ద జలాలపురం ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త గంగన్న ప్రమాదవశాత్తు సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న దండు శ్రీనివాసులు అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి వెళ్లి ఆయన మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి గంగాధర్, అనిల్‌కుమార్ యాదవ్, చలమయ్య యాదవ్, కృష్ణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆధార్ కేంద్రాలు

నార్పల : విద్యార్థుల సౌకర్యార్థం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల, పప్పూరు గురుకుల పాఠశాలల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి నారపరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలివిడతలో ఆధార్ మార్పులు, చేర్పులు చేయించుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత రసీదును సచివాలయాల్లో అందజేస్తే ఆధార్ అప్‌డేట్ చేస్తారని తెలిపారు.

వికలాంగుల పింఛన్ల పరిశీలన వాయిదా

తాడిపత్రి : తాడిపత్రిని దివ్యాంగ పెన్షన్‌దారులకు ఈనెల 19, 20, 21వ తేదీల్లో నిర్వహించాల్సిన పెన్షన్ల పున:పరిశీలనను వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 23న సత్యసాయి శతజయంతి వేడుకలకు వచ్చే వీఐపీలు, భక్తులకు వైద్యసేవలు అందించేందుకు వైద్యులు పుట్టపర్తికి వెళ్లాల్సి ఉన్నందున వాయిదా వేసినట్లు తెలిపారు. తర్వాత తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

నేరాలు ఘోరాలు

యువతి ఆత్మహత్య

గుత్తి : పట్టణంలోని పాత సిపిఐ కాలనీలో సోమవారం ప్రియా (22) యువతి యువతి ఆత్మహత్య చేసుకుంది. ఎఎస్ఐ నాగమణిక్యం తెలిపిన వివరాల మేరకు.. యాడికి మండలం కోనఉప్పలపాడుకు చెందిన నాగలక్ష్మి, పుల్లారావు దంపతుల కుమార్తె ప్రియాతో కలిసి కొన్నేళ్లుగా పట్టణంలోని పాత సిపిఐ కాలనీలో నివాసం ఉండేవారు. నాగలక్ష్మి ఆకుకూరలు వ్యాపారం చేసేది. ఈనేపథ్యంలో ప్రియా కొంతకాలంగా కడుపునొప్పి బాధపడుతూ ఉండేది. పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్న నయం కాకపోవటంతో బాధను భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఇంటి పైకప్పునకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పప్పూరులో మహిళ..

నార్పల : మండల పరిధిలోని బి.పప్పూరు గ్రామానికి చెందిన ఆదినారాయణ భార్య మదమంచి చెన్నమ్మ (55) తోట వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హత్యకేసులో ముగ్గురు అరెస్టు

బెలుగుప్ప : భార్య హత్యకేసులో భర్తను అరెస్టు చేసినట్లు సిఐ మహానంది తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. మండల కేంద్రంలో గత గురువారం సాయంత్రం అనుమానంతో బోయ శాంతిని భర్త ఆంజనేయులు వేటకొడవలితో నరికి నరికి హత్య చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో సోమవారం సాయంత్రం గుండ్లపల్లి క్రాస్ వద్ద ఆంజనేయులుతోపాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ మహేష్, సిబ్బంది నాగరాజు, బాషా, తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన వైద్యుడి మృతదేహం లభ్యం

ఆత్మకూరు : మండల పరిధిలోని హంద్రీనీవా కాలువలో ఆదివారం గల్లంతైన బెళుగుప్ప మెడికల్ ఆఫీసర్ కార్తీక్‌రెడ్డి (39) మృతదేహం సోమవారం సాయంత్ర లభ్యమైంది. పంపనూరు మెయిన్ రోడ్డు నుంచి గోరిదిండ్ల రోడ్డులో నాలుగు కిలోమీటర్ల దూరంలో మృతదేహం కనిపించినట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

జనరేటర్‌లో వ్యక్తి మృతి

అనంతపురం : నగరంలోని సాయినగర్ మొదటి క్రాస్‌లో ఉన్న భారతి హాస్పిటల్ ముందు ఉన్న మహీంద్ర జనరేటర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..సోమవారం జనరేటర్ వద్దకు వెళ్లిన ఆసుపత్రి సిబ్బంది దుర్వాసన వస్తుండటంతో గమనించారు. దీంతో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు గుర్తించి పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే సాయినగర్ విఆర్ఒ రాజారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుకుని పరిశీలించారు. తర్వాత పోలీసులు చేరుకుని కరెంట్ షాక్‌తోనే వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. కాగా ఈనెల 8వతేదీన రాత్రి 7.52 గంటలకు గుర్తు తెలియని మగ వ్యక్తి (55-60 మధ్య) వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. మృతదేహాన్ని గుర్తిస్తే సిఐ సెల్ 94407 96806 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు

పోలింగ్ బూత్ మార్చాలని వినతి

ప్రజాశక్తి-కుందుర్పి

స్థానిక సంస్థల(ఎంపిటిసి, జడ్పిటిసి) ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్ మార్చా లని కోరుతూ సోమవారం సర్పంచి మారుతీశ్వరిరామ్మూర్తి, వైసిపి మండల కన్వీనర్ హనుమంతరాయుడు ఆధ్వర్యం లో తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో తహశీల్దార్ ఓబులేసుకు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ 182, 183 పోలింగ్ బూత్‌ల పరిధిలోని కుందుర్పి మహిళలు, వికలాంగులు, వృద్ధులు రానుపోనూ 6 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ఆయా బూత్‌లను కుందుర్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరారు. వారితో పాటు రామ్మూర్తి, నరసింహప్ప, మల్లికార్జున, హరిదాసులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు విశ్వేశ్వర్‌ప్రసాద్, బసప్ప, లక్ష్మణమూర్తి, సత్యనారాయణ, రాంబాబు, మూర్తి, రాజు ఉన్నారు.

హెచ్‌ఎల్‌సి గట్టు మట్టి తరలింపు నేరం

ప్రజాశక్తి-రాయదుర్గం

తుంగభద్ర ఎగువ కాలువ గట్టుపై మట్టిని తవ్వి తరలించడం నేరమని, ఈ చర్యలకు పాల్పడిన కాంట్రాక్టర్, అధికార పార్టీ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి గౌని ప్రతాపరెడ్డి హెచ్‌ఎల్‌సి అధికారులను కోరారు. ఎగువ కాలువ పక్కన గట్టుపై మట్టిని తవ్వి అక్రమంగా కర్నాటక ప్రాంతానికి తరలిస్తున్నట్లు మీడియాలో వార్తలు రావడంతో ప్రతాపరెడ్డి స్పందించి తుంగభద్ర బోర్డు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. రాష్ట్రంలో అధికారపార్టీకి చెందిన కొందరు కర్నాటక ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఈ చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనివల్ల రైతులు, తుంగభద్ర కాలువకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందన్నారు. ఇకనైనా తుంగభద్ర బోర్డు అధికారులు ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కర్నాటక ప్రాంతంలో కూడా ఈ ఘటనపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపినట్టు ప్రతాపరెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా సహజ వనరుల దోపిడీ జరిగితే జిపిఆర్ హెల్ప్ లైన్ 7386566233కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని కోరారు.

టిడిపికి రూ. కోట్లు కురిపిస్తున్న మట్టి దందా

ప్రజాశక్తి-రాయదుర్గం

బొమ్మనహాల్ మండలంలో మట్టి దందా ద్వారా టిడిపి రూ. కోట్ల ఆదాయం గడిస్తుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిందనూరు నాగరాజు విమర్శించారు. ఈ విషయంపై మీడియాలో వార్తలు వస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం అన్నారు. టిడిపికి చెందిన ఓ ముఖ్య నాయకుడే ఈ దందా చేయిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో మట్టి, ఇసుక, కంకర, తదితర సహజ వనరుల దోపిడీని బీఎస్పీ వెలుగులోకి తెచ్చినా అరికట్టే అధికారులే లేరన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సహజ వనరుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, లేనిచో బీఎస్పీ ప్రత్యక్షంగా రంగంలోకి దిగి అడ్డుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

19న అన్నదాత సుఖీభవ నిధులు విడుదల : ప్రభుత్వ విప్

ప్రజాశక్తి-రాయదుర్గం

ఈ నెల 19వ తేదీ అన్నదాత సుఖీభవ రెండో విడత సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయను న్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం రైతులకు రూ. 20వేల చొప్పున అందజేస్తుందన్నారు. అందులో భాగంగా తొలి విడతగా రూ. 7వేలు రైతుల ఖాతాల్లో జమ చేశామని, రెండో విడత రూ. 7వేలను ఈ నెల 19వ తేదీ రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 38,508 మంది రైతులకు రూ. 26.95 కోట్లు జమ అవుతాయన్నారు. రైతుకు విత్తనం మొదలుకొని పంట అమ్మకం వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉందన్నారు. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేని పక్షంలో మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేని జగన్ అండ్ కో సోషల్ మీడియా, వైసిపి అనుకూల మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తుందన్నారు. వారి దుష్ప్ర చారాన్ని తిప్పికొట్టేందుకు ప్రతి కుటుంబం నుంచి ఒకరు కార్యోన్ముఖులై ప్రభుత్వం తరపున ప్రచార కర్తగా పని చేయాలన్నారు. ఈ నెల 19వ తేదీ కణేకల్లులో రెండో విడత అన్నదాత సుఖీభవ సంక్షేమ లబ్ధిని రైతు ఖాతాలకు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

బాలయ్యపై దుష్ప్రచారాన్ని అభిమానులు సహించరు

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై అనవసరంగా నోరు పారేసుకుంటే ఆయన అభిమానులు సహించబోరని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ టిడిపిని స్థాపించినప్పటి నుంచి హిందూపురం నందమూరి కుటుంబానికి, పార్టీకి పెట్టని కోటగా నిలిచిందన్నారు. నాటి నుంచి నేటి వరకూ ప్రశాంతత, అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన హిందూపురంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయన్నారు. అయితే స్థాయిలేని కొందరు వైసిపి నాయకులు బాలకృష్ణను తీవ్రంగా విమర్శించడాన్ని అభిమానులు సహించలేకపోయారన్నారు. వైసిపి నాయకులు అనవసరంగా నోరు పారేసుకోవడం తగదన్నారు.

'కాలవ'కు ఎన్జీవోల సత్కారం

నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ నాన్ గెజిటెడ్ ఉద్యోగ సంఘం నేతలు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఉద్యోగుల సంక్షేమానికి పాటు పడాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. కార్యక్రమంలో ఎన్జీవోల సంఘం అధ్యక్షులు కెంచే లక్ష్మీనారా యణ, సహాధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు వీరేష్, పద్మావతి, సురేష్, కృష్ణమోహన్, మహిళా విభాగం అధ్యక్షులు చంద్రకళ, సరోజ, తులసి, తదితరులు పాల్గొన్నారు.

కాలవ శ్రీనివాసులను సన్మానిస్తున్న ఎన్జీవో సంఘం నాయకులు

గోవిందవాడలో నీటి ఎద్దడి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని కళ్లుదేవనహళ్లి గ్రామ సమీపంలో వేదావతి నదిలో వేసిన బోరు మోటర్ గత ఆదివారం కాలిపోయింది. ఆ మోటారు మరమ్మతులు చేయక పోవడంతో గోవిందవాడ గ్రామంలో వారం రోజులుగా తాగునీటి సమస్య తీవ్రమైంది. ప్రధానంగా దళితవాడ, బిసి కాలనీ, సచివాలయం కాలనీ, శివాలయం కాలనీ, వాల్మీకి సర్కిల్‌లో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 8 చేతిపంపులు ఉన్నా అవి పని చేయడం లేదు. దీంతో విధి లేని పరిస్థితుల్లో సమీపంలోని వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని మహిళలు వాపోతున్నారు. ఇకనైనా పంచాయతీ అధికారులు, సర్పంచి వెంటనే మోటారు మరమ్మతులు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పొలాల దగ్గర నుంచి నీటిని తెచ్చుకుంటున్న మహిళ

హెచ్‌ఎల్‌సికి పొంచి ఉన్న ప్రమాదం..!

కాలువ పక్క నుంచే పెద్దఎత్తున మట్టి తరలింపు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలో తుంగభద్ర ప్రధాన కాలువ 105వ కిలోమీటర్ సమీపంలో జిందాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పెద్దఎత్తున మట్టిని తరలిస్తోంది. దీంతో జిల్లాకు తాగు, సాగునీరు అందిస్తున్న తుంగభద్ర ప్రధాన కాలువకు ప్రమాదం పొంచి ఉందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిటాచి ఏర్పాటు చేసి కాలువకు కుడివైపున ఇప్పటికే చాలా లోతు తవ్వి మట్టిని తరలించేశారు. దీంతో అక్కడ ఎకరా స్థలంలో సుమారు 20 అడుగుల మేర గుంత ఏర్పడింది. తద్వారా కాలువలో నుంచి నీరు లీకై ఆ గుంతలోకి చేరుతోంది. మట్టి తరలింపు ఇలాగే కొనసాగితే కాలువకు గండి పడి నీరు పెద్దఎత్తున వృథా అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు, హెచ్‌ఎల్‌సి ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా హెచ్‌ఎల్‌సి అధికారులు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రధాన కాలువకు సుమారు 200 మీటర్ల వరకూ ఎలాంటి లోతైన గుంతలు, మట్టి తరలింపు లాంటి పనులు చేయకూడదని నిబంధన ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారని చెప్పవచ్చు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి మట్టి తరలింపును అరికట్టాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై కణేకల్లు సెక్షన్ డీఈ దివాకర్‌రెడ్డిని వివరణ కోరగా అలాంటిదేమీ తమ దృష్టికి రాలేదని సమాధానం దాటవేశారు.

హిటాచీతో తవ్విన గుంత

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వివిధ సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీలకు సత్వర పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఓ.ఆనంద్ తెలియజేశారు. అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారులను స్వీకరించారు. కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున రెడ్డి, ఆనంద్, రమేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొని ప్రజల నుంచి 395 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

బస్సుల ఫిట్‌నెస్‌పై నేడు ధర్నా

ప్రజాశక్తి-రాయదుర్గం

ఫిట్‌నెస్ లేని విద్యాసంస్థల బస్సులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఆర్‌టిఒ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్ తెలిపారు. పట్టణంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పలు కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు ఫిట్‌నెస్, కండిషన్‌లో లేని బస్సులు నడుపుతున్నాయని, పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి రాకపోకలు సాగిస్తున్నా యన్నారు. దీంతో స్కూల్, కాలేజీల బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. కావున అధికారులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేయాలన్నారు. అలాగే డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నారా విషయాన్ని గుర్తించాలన్నారు. మోటారు వాహనాల చట్టాలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల రక్షణ కోసం జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఏఐవైఎఫ్ స్థానిక కోశాధికారి నాగయ్య, సభ్యులు గంగాధర్, శంకర్, సురేష్, తేజ పాల్గొన్నారు.